రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# ఢిల్లీ ప్రభుత్వం యెక్క నీటి రాయితీ

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

రాయితీ అనేది లెక్క లేనంత ధనాన్ని గుర్తుతెలియని వారికి అందచేసేది. రాయితీలు పంచిపెట్టడం ద్వారా ప్రభుత్వం ధరలనుగానీ, ఖర్చులనుగానీ తగ్గించలేదు. అది ఇప్పటి ధరలను, ఖర్చులను అలాగే కోనసాగిస్తుంది. పన్నులద్వారా వసూలు చేసిన ధనాన్ని అది ఒక వర్గానికి రాయితీల రూపంలో తరలిస్తుంది. రాయితీలు ఎక్కువైన కొద్దీ పన్నులను పెంచాల్సి వస్తుంది. రాయితీలద్వారా ప్రభుత్వం స్వల్పకాలిక లబ్ధిని ఆశిస్తుంది. అది రేపటికి అప్పులను మిగిలిస్తుంది. రాయితీలు అనేవి వెనుకబడిన వర్గాల వారికి చుక్కేదురవుతాయి. దీనికి మీటరు ద్వారా 20 కిలో లీటర్లలోపు నీటిని వాడే వారికి అందుబాటుచేసే పధకాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చు. రాయితీలు సరఫరా చేసే సంస్థల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుంది. మొదటిగా, నీటిని ఇప్పుడు అందుబాటులో లేని వారికి చేర్చడం పెద్ద సవాలు. ప్రతి ప్రాంతంలో ప్రతి ఇంటికీ నీటి కనెక్షన్ ఇవ్వడం అనేది ఆరోగ్యంగా ఉండే నీటి సంస్థల వల్లనే అవుతుంది, ఆర్థికంగా దెబ్బతిన్న డి.జె.బి. వల్ల అది కాదు. నీటి రాయితీ వ్యవస్థ ఢిల్లీలోని అట్టడుగు వర్గాల వారిని పూర్తిగా విస్మరించింది. ఈ వర్గం వారు నీటి సరఫరా వ్యవస్థలోనే లేరు. నీటి పైపులు లేని ప్రాంతాలు, కుళాయి లేని ఇండ్లు, మీటరు లేని ఇండ్లు, పనిచేయని మీటర్లు ఉన్న ఇండ్లు ఈ రాయితీలకు నోచుకోవు. ఎన్.డి.ఎం.సి. ప్రాంతంలో ఉన్న ఇండ్లకు, ముఖ్యంగా తక్కువ వేతనాలు పొందుతున్న వారినీ, ఢిల్లీ కంటోన్మెంటు ప్రాంతంలో ఉన్న వారినీ ఈ రాయితీ పధకంనుండి బయట పెట్టారు. ఈ రాయితీలు అణగారిన వారినీ, మీటరు ఉన్న వారిలో కొందరినీ విస్మరించింది.

ఢిల్లీలో దాదాపు 18 లక్షల నీటి కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 8.5 లక్షల కనెక్షన్లకు మీటర్లు ఉన్నాయి. దాదాపు 5 లక్షల మీటర్లు పనిచేయడము లేదు, లేక చెడిపోయినవి. మిగిలిన కనెక్షన్లకు మీటర్లు లేవు. గుడిసెలు ఉన్న ప్రాంతాలకు చాలావరకు నీటి సరఫరా లేదు, అందువలన వారికి ఉచిత నీటి పధకం వర్తించదు. వారు టాంకర్ లపై పూర్తిగా ఆధార పడుతున్నారు. ఇప్పటివరకు అనుమతింపబడని చాలా ప్రాంతాలకు నీటిపైపులు ఇంకా వేయవలసి ఉన్నవి. అక్కడ వ్యక్తిగత ఇంటి కనెక్షన్లు లేవు, అందువలన వారికి ఉచిత నీటి పధకం వర్తించదు. సహకార ఇండ్ల కాలనీలలో మూకుమ్మడిగా నీటి సరఫరా జరుగుతుంది, వారికి వ్యక్తిగత మీటర్లు లేవు. అందువలన వారికి కూడా ఉచిత నీరు అందవు. ఢిల్లీ లోని మద్య తరగతి వారిలో మీటరు ఉన్న వారిలో నెలకు 20 కిలో లీటర్లు, అంటే రోజుకు 666 లీటర్ల, నీరు వాడే వారికి

మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. దానికి మించి వాడేవారికి మొత్తం వాడకానికి చార్జీల్లో 10% పెరుగుతుంది. ఈ పద్ధతి ప్రకారం ఢిల్లీని నాలుగు భాగాలుగా విభజించారు. మొదటి రకం, పైపులు, నీటి కనెక్షన్లు లేని వారు. వారు ఈ పథకంకు క్రిందకి రారు. మీటర్లు లేకనో, లేక అవి చెడిపోయి ఉండడంవలనో వారు కూడా పథకానికి బయట ఉండిపోతారు. నేలకు 20 కిలో లీటర్లలోపు నీటిని వినియోగించే వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మిగిలిన వారు, అంటే నేలకు 20 కిలో లీటర్లకు పైన వినియోగించే వారు, 10% ఎక్కువ బిల్లును కట్టవలసి వస్తుంది. అంటే, ఈ పథకం వలన లబ్దిని ఆ నాలుగు వర్గాల్లో ఒకరు మాత్రమే పొందగలుగు తారు. ఆ వర్గం కూడా అట్టడుగు వర్గం కాదు.

**************